క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ వేణుగోపాలచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ గొల్లగూడ ఫీడర్ పరిధిలోని మిర్యాలగూడ రోడ్, దుర్గా కాలనీ, కలెక్టరేట్, ఫారెస్ట్ ఆఫీస్ రోడ్, శివాలయం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ప్రజలు సహకరించాలని కోరారు.

నూతన కమిటీ ఎన్నిక

నల్లగొండ టౌన్: నల్లగొండ పట్టణంలోని గౌడ హాస్టల్‌లో ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్న గౌడ్ సమక్షంలో జిల్లా గోపా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దంతురి సైదులుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా నేలపట్ల శ్రీధర్‌గౌడ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా పంతంగి కరుణాకర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. కార్యక్రమంలో దంతూరి సైదులు గౌడ్, నకరికంటి శ్రీనయ్య గౌడ్, సిద్దగోని పర మేష్‌గౌడ్, చెక్కిళ్ల మధుసూదన్‌గౌడ్, మీనయ్య గౌడ్, జి వేణుబాబుగౌడ్, జాజుల లింగంగౌడ్, రాంబాబుగౌడ్, సోమశేఖర్‌గౌడ్, తండు కృష్ణ చైతన్య గౌడ్, దూసరి కిరణ్‌గౌడ్, నిమ్మల పిచ్చ య్యగౌడ్, శంకర్ గౌడ్, రేకుల గడ్డ నరసింహ గౌడ్, పంతంగి కరుణాకర్ గౌడ్ పాల్గొన్నారు.

మునుగోడు: ఆశా కార్యకర్తల నూతన కమిటీని సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు సమక్షంలో ఆదివారం మునుగోడు లో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలిగా వి.నిర్మల, కార్యదర్శిగా ఎం.కవితతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు

రేపు దాశరథి శత జయంతి మహోత్సవం

రామగిరి(నల్లగొండ): తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, సాహితీ మేఖల చండూరు సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన రవీంద్రభారతిలో మహాకవి దాశరథి కృష్ణమా చార్య శత జయంతి మహోత్సవం నిర్వహిస్తు న్నట్లు సాహితీ మేఖల సంస్థ ప్రధాన కార్యదర్శి పున్నమి అంజయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాహితీ మేఖల సంస్థ అధ్యక్షుడు అంబటిపూడి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి అధ్య క్షతన జరిగే కార్యక్రమానికి కవులు, కళాకారు లు హాజరుకావాలని కోరారు.

చిన్నారుల పెద్ద మనస్సు



బియ్యం అందజేస్తున్న బాలికలు

చిట్యాల: మండలంలోని నేరడ గ్రామానికి చెం దిన వడ్డెపల్లి సైదులు ఇటీవల మృతి చెం దాడు. దీంతో నిరుపేద సైదులు కుటుంబాన్ని ఆదుకునేందుకు మృతుడి కూతురు మహేశ్వ రితోపాటు జెడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి చదువుకుంటున్న స్నేహితులు ముందుకు వచ్చారు. వారు దాచుకున్న కొద్దిపాటి డబ్బుల తో ఇరవై కేజీల బియ్యం, పదిహేను కేజీల మంచినూనెను ఆదివారం తమ స్నేహితురాలు మహేశ్వరికి అందజేశారు. చిన్నారులు చేసిన సాయాన్ని పలువురు అభినందించారు.

చౌడంపల్లి వాసికి డాక్టరేట్



ఆంజనేయులు

నార్కట్‌పల్లి: మండలంలోని చౌడంపల్లి గ్రామానికి చెందిన దామెర ఆంజనేయులు ఉస్మానియా యూనివర్సిటీ జియాలజి విభాగం నుంచి ఆదివారం డాక్టరేట్ పొందారు. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డులో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న ఆంజనేయులు.. యూపీబీ జిర్కాన్ జియోక్రోనాలజీ, జియో కెమిస్ట్రీ, జెనెసిస్ ఆఫ్ పాలియో టు మెసోప్రో టెరోజోయిక్ గ్రానిటోడ్స్ అండ్ థెర్ జియాడై నమిక్ సిగ్నిఫికెన్స్ (శిలల వయసు, కంపో జిషన్ వాటి ప్రాముఖ్యత) అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ లభించింది. సీఎస్ఐఆర్ శాస్త్రవేత్త బాబు, అసోసియేట్ ప్రొ ఫెసర్ కె.శ్రీను పర్యవేక్షణలో ఆంజనేయులు పరిశోధన చేయడమే గాక పరిశోధన గ్రంథం రూపొందించారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

చిట్యాల: మండలంలోని చిన్నకాపర్తి గ్రామా నికి చెందిన ఇస్మాయిల్ పేగు క్యాన్సర్‌తో ఇటీ వల మృతి చెందాడు. దీంతో అతడితో కలిసి ఆ గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో 2001–02 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదువుకున్న స్నేహితులంతా ఇస్మాయిల్ కుటుంబాన్ని ఆదు కునేందుకు ముందుకు వచ్చారు. వారు సేకరిం చిన రూ.66 వేలను మృతుడి ఇద్దరు కుమార్తెల పేరున పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, ఆ పత్రాలను ఆదివారం అందించారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, దొడ్డి రాంమూర్తి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలు అందజేస్తున్న స్నేహితులు

విస్తరిస్తున్న క్షయ వ్యాధి !

- ఏటా పెరుగుతున్న బాధితుల సంఖ్య
- గత నెలలో 46 కేసులు నమోదు
- టీబీ ముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రజలకు అవగాహన



ఓగోడు ఆరోగ్య కేంద్రంలో క్షయ పరీక్షల కోసం వచ్చిన ప్రజలు



క్షయపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

నకిరేకల్ : ఏటా క్షయ వ్యాధి బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. క్షయ బారిన పడితే చావు తప్పదనే భావన ఒకప్పుడు ఉండేది. ప్రస్తుతం ఆధునిక చికిత్స పద్ధతులు అందుబాటు లోకి రావడంతో క్షయను నయం చేయడం సులువైంది. ఈ వ్యాధిని నివారించేందుకు గడిచిన మే మాసంలో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని తీసుకు వచ్చింది. కార్యక్రమంలో భాగంగా క్షయ నియంత్ర ణ అధికారులు గ్రామాల్లో శిబిరాలు నిర్వహిస్తు న్నారు. 2030 సంవత్సరం నాటికి క్షయ వ్యాధిని అంతమొందించాలనేదే ఈ కార్యక్రమ లక్ష్యం. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో అవ గాహన కార్యక్రమాలు, సదస్సులు, ప్రత్యేక క్యాం పులు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నారు. నకిరేకల్ టీబీ నియంత్రణ యూనిట్ పరిధిలో నకి రేకల్, కేతేపల్లి, కట్టంగూర్, శాలిగౌరారం మండ లాలు ఉన్నాయి. ఈ మండలాల్లో గత ఆరేళ్లలో 1484 మంది క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి.

ఏరియా ఆస్పత్రిలో ట్రూ నాట్ సెంటర్

నకిరేకల్ ఏరియా ఆస్పత్రిలో రూ.25 లక్షలతో ఏర్పాటు చేసిన ట్రూ నాట్ ల్యాబ్‌లో ఆధునిక యం త్రాల ద్వారా పరీక్షలు చేస్తున్నారు. ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జూన్ మాసం నుంచి ఆయా మండలాల్లో స్క్రీనింగ్ పరీక్ష లు చేస్తున్నారు. గడిచిన 45 రోజుల్లో ఆయా మండ లాల్లో 87 శిబిరాలను నిర్వహించగా 46 టీబీ కేసు లు గుర్తించారు.

ఆరు నెలలుగా అందని సాయం

క్షయ వ్యాధి బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిక్షయ పోషణ యోజన కింద పౌష్టికాహారం, మెడి సిన్ కోసం ప్రతి నెలా రూ.1000 సహాయం అం దజేస్తుంది. ఈ సహాయం గత జనవరి మాసం నుంచి నిలిచిపో యిది. సహాయం కోసం బాధితు లు ఎదురు చూస్తున్నారు.

ఆరేళ్లలో నమోదైన కేసులు (నకిరేకల్ యూనిట్)

సంవత్సరం	బాధితుల సంఖ్య
2000	324
2021	263
2022	329
2023	324
2024	308
2025	158

మండలాల వారీగా క్షయ బాధితుల వివరాలు

నకిరేకల్ టీబీ యూనిట్ పరిధిలో నకిరేకల్, కట్టం గూర్, శాలిగౌరారం, కేతేపల్లి మండలాల్లో 2015వ సంవత్సరం నుంచి 2019 వరకు 1042 మంది బాధితులు నమోదు కాగా.. 2000 నుంచి జూన్ 2025 వరకు క్షయ బాధితులు సంఖ్య 1484 నమోదయింది. 2000– 2025 జూన్ నాటికి నకిరే కల్ మండలంలో 559 మంది, కేతేపల్లి మండలం లో 242, కట్టంగూర్ మండలంలో 386, శాలిగౌరారం మండలంలో 297 మంది క్షయ బాధి తులు ఉన్నారు.

6553 మందికి స్క్రీనింగ్ టెస్టులు

జూన్ నుంచి ఇప్పటి వరకు ఆయా మండలాల్లో 87 శిబిరాలు ఏర్పాటు చేసి 6553 మందికి స్క్రీనిం గ్ టెస్టులు చేయగా 296 మందిని అనుమానితు లుగా గుర్తించారు.177 మందికి తెమడ పరీక్షలు చేయగా 46 మందికి వ్యాధి నిర్ధారణ అయినట్లు గుర్తించారు.

ఐదు చోట్ల నిర్ధారణ కేంద్రాలు

క్షయ నిర్ధారణ కోసం ఐదు చోట్ల పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. నకిరేకల్ ఏరియా ఆస్పత్రి, నకిరే కల్ మండలం ఓగోడు, కేతేపల్లి, శాలిగౌరారం, కట్టంగూర్ మండల కేంద్రాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

అత్యాధునిక చికిత్స అందిస్తాం



నకిరేకల్ ఏరియా వైద్యశాలతోపాటు అన్ని పీహెచ్‌సీ కేంద్రాల్లో క్షయ నిర్ధారణ పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. టీబీ ముక్త్ భారత్ అభియాన్ ద్వారా శిబిరాలను నిర్వహిస్తున్నాం. వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే దాని తీవ్రత ఆధారంగా ఉచితంగా అత్యాధునిక చికిత్స అందిస్తాం. గ్రామాల్లో పనిచేస్తున్న ఆశా కార్య కర్తలు నిత్యం క్షయ బాధితుల ఇంటి వద్దకు వెళ్లి మందులు అందజేస్తున్నారు.

–యాసారపు రామకృష్ణ, క్షయ చికిత్స పర్యవేక్షకుడు, నకిరేకల్

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నార్కట్‌పల్లి : ఏపీ లింగోటంలో ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నార్కట్‌పల్లి: పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రె స్ ప్రభుత్వం పని చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం నార్కట్‌పల్లి మండలంలోని 26 గ్రామ పంచాయతీల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థా పన చేశారు. ప్రతి గ్రామపంచాయతీలో రెండు మూడు ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ పేద ప్రజలకు రేషన్ కార్డులు, పిం ఛన్లు, ఇళ్లు మంజూరు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. నార్కట్‌పల్లి మండలంలో 540 ఇళ్లు మంజూరు చేశామని, మరో విడతలో మరి కొంత మంది పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. తుంగతుర్తిలో జరిగే సీఎం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నార్కట్‌పల్లిలో ఎమ్మెల్యే వేముల వీరేశం మొక్కలు నాటారు.

అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

అక్కెనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పను లకు శంకుస్థాపన చేయడానికి ఎమ్మెల్యే వీరేశం వచ్చిన సమయంలో అధికారులు ఎవరూ లేరు. 26 గ్రామ పంచాయతీల్లో శంకుస్థాపనల కార్యక్రమం షెడ్యూల్ అందజేసినా అధికారులు నిర్లక్ష్యం చేయ డంపై ఎమ్మెల్యే మండిపడ్డారు. సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని మం డల స్థాయి అధికారులకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ ఉమేష్, హౌసింగ్ ఏఈ ఇందు, ఎంపీఓ సుధాకర్, ఏపీఓ యాదయ్య, కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, గడ్డం పశుపతి, వడ్డే భూపాల్‌రెడ్డి, బండ సాగర్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, జెర్రిపో తుల భరత్, నూకల శంకర్.కొండయ్య. సిద్ధగోని స్వామి, దాసరి రాజు, వరాల రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపోనకు పూర్వ వైభవం తీసుకొస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హామీ ఇవ్వడంతో ఆదివారం స్థానిక బస్టాం డ్‌లో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, జెర్రిపోతుల భరత్, అయితరాజు యాదయ్య, దూదిమెట్ల సత్తయ్య, సత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి , ప్రజ్ఞాపూర్ సత్తి, సంపత్ పాల్గొన్నారు.

పేదోడి సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం

కట్టంగూర్ : పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభు త్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం కట్టంగూర్ మండలంలోని పరడ, మునకుంట్ల, ఈదులూరు, నారెగూడెం, నల్లకుంటబోలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకస్థాపన చేసి మాట్లాడారు. ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, రెడ్డిప ల్లి సాగర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, పుట్ట నర్సింహారెడ్డి, గడుసు శంకర్‌రెడ్డి, ఐతగోని నర్సింహ, మంగదుడ్ల శ్రీనివాస్, నం ద్యాల వెంకట్‌రెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.

15న జిల్లా మహాసభ

మునుగోడు: దేవరకొండలో ఈ నెల 15న నిర్వహిం చనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 23వ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గుర్జ రామచంద్రం కోరారు. ఆదివారం మునుగోడులో జరిగిన పార్టీ మండల కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్య దర్శి చాపల శ్రీను, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభు త్వం కృషి చేస్తోందని మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ విద్యాలయంలో పదో తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యా ర్థినులకు ఎమ్మెల్యే ఆదివారం నగదు బహుమతి అందించి శాలువాలు కప్పి ఘనంగా సన్మానిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి పదో తరగతిలో మొదటి ర్యాం కు సాధించిన విద్యార్థికి రూ.25వేలు, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థికి రూ.15వేలు, తృతీయ స్థానం పొందిన విద్యార్థికి రూ.10వేలకు పెంచు తానని తెలిపారు. అంతకుముందు మండల కేం ద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోమటి రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారం భించారు. సుమారు 930 మందికి వైద్య పరీక్షలు చేయగా అందులో 233 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించి 132 మందిని హైదరాబాద్‌లోని శంకర కంటి ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఎమ్మెల్యే వైద్య శిబిరానికి వచ్చిన పేదలకు అన్న దానం చేశారు. మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్, మండల అధ్యక్షుడు రాం దాస్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమ నేని రవీందర్‌రావు, డీసీసీ ఉపాధ్యక్షుడు మేకల జగ న్మోహన్‌రెడ్డి, బేత వెంకటేష్‌యాదవ్, మండల అధ్య క్షుడు కోడాల అల్వాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు మేతరి యాదయ్య, పాశం సురేందర్‌రెడ్డి, పాల్వాయి అనిల్‌రెడ్డి, కుంభం సురేందర్‌రెడ్డి, భీమానాయక్, కల్లెం జైపాల్‌రెడ్డి, మాస చంద్రశే ఖర్, ఐతపాక జంగయ్య, బిచ్యానాయక్, జమ్ముల వెంకటేష్, రావుల రాములుగౌడ్, మాతంగి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని కప్పకాముడు ఆట



నకిరేకల్: కప్పకాముడు ఆడుతున్న గ్రామస్తులు



చిట్యాల: కప్పకాముడు ఆడుతున్న మహిళలు

నకిరేకల్ : వర్షాలు కురవాలి వాన దేవుడా అంటూ నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామంలో ఆదివారం గ్రామస్తులు కప్పకాముడు ఆడి పూజలు చేశారు. కర్రకు కప్పలను కట్టి జల బిందెలతో పూజలు చేశారు. కప్పను రోకలి బండకు వస్త్రంతో కట్టి పసుపు కుంకుమలు పెట్టి ఇద్దరి చిన్న పిల్లలు ఇళ్లిళ్లు తిరుగుతూ వాన దేవుడి పాటలు పాడారు. నెల్లి బండ గుట్టపై ఉన్న శ్రీ లింగమంతుల స్వామికి, గంగమ్మ దేవికి వరద పాయసం వండి నైవేద్యం సమర్పించారు.

చిట్యాల: వర్షాకాలం ప్రారంభం అయినప్పటికీ చిట్యాల మండలంలో సరైన వర్షాలు కురవడం లేదు. దీంతో మండలంలోని వనిపాకల గ్రామంలో మహిళలు ఆదివారం కప్పకాముడు ఆడారు. వర్షా లు కురవాలని మహిళలు పాటలు పాడుతూ ఆటలు ఆడారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కట్టంగూరి పద్మ, పలువురు మహిళలు, బాలికలు, యువతులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

కనగల్: హైదరాబాద్‌లో ఆగస్టు 3న నిర్వహించ నున్న ఎరుకల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ సభ కరపత్రాన్ని ఆదివారం కనగల్ లో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెలుగు వెంక టయ్య, జిల్లా అధ్యక్షురాలు వెలుగు నిర్మల, ఉపా ధ్యక్షురాలు పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కుతాటి రామలింగమ్మ, జిల్లా అధ్యక్షుడు వజ్రగిరి అం జయ్య, ఉపాధ్యక్షులు వెలుగు నరసింహ, ప్రధాన కార్యదర్శి రుద్రాక్షి భాస్కర్ పాల్గొన్నారు.

అమ్మవారికి సారె సమర్పణ



పారాయణం చేస్తున్న భక్తులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని శ్రీ ఓంకారేశ్వర కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆదివారం అమ్మవారికి శ్రీ లలిత సహస్రనామ పారాయణ బృందం ఆధ్వర్యంలో ఊరేగింపుగా సారే, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం భక్తు లు పారాయణాలు పఠించారు. కార్యక్రమంలో లలిత సహస్రనామ పారాయణ బృందం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పెయింటింగ్ కార్మికుల కూలి పెంచాలి

నల్లగొండ టౌన్: పెరుగుతున్న ధరలకు అనుగుణం గా పెయింటింగ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య కోరారు. నల్లగొండలో ఆదివారం నిర్వహించిన సీఐటీయూ సమావేశంలో వారు మాట్లాడారు. ఆగస్టు 1 నాటికి నూతన రేట్లు నిర్ణయించి అమలు చేసుకోవాల న్నారు. భీమనపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీఐటీయూ టౌన్ కన్వీనర్ అవుట రవీందర్, యూనియన్ గౌరవ సలహాదారు కత్తుల జగన్, కార్యదర్శి దుప్పలపల్లి శంకర్, కోశాధికారి బైరు నరసింహ, ఉపాధ్యక్షుడు బుషిపాక యాద గిరి, సహాయ కార్యదర్శి ఎస్.కె.జాని, ప్రచార కార్య దర్శి ఆకారం చరణ్ , సభ్యులు కత్తుల వెంకన్న, జంజరాల శేఖర్ పాల్గొన్నారు.

గడువు పొడిగింపు

నాంపల్లి: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ ఇంటర్‌లో 2025–26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ప్రభుత్వం గడువు పెంచిందని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్, ప్రిన్సిపాల్ గం ధం మోహన్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుము లేకుండా ఈ నెల 31 వరకు ప్రవేశాలను పొందవచ్చని పేర్కొన్నారు. వివరాలకు కళాశాల అసిస్టెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఫోన్ నంబర్ 9160389007ను సంప్ర దించాలన్నారు.

వైభవంగా బోనాల వేడుకలు



నకిరేకల్ : బోనాలతో వస్తున్న భక్తులు



నల్లగొండ పట్టణంలోని మర్రిగూడలో బోనాలతో వస్తున్న మహిళలు

నకిరేకల్ : పట్టణంలోని సంతోష్‌నగర్‌లో వెలిసిన శ్రీ స్వయంభు కాళికామాత ఆలయంలో ఆదివారం ఆషాఢ మాసం బోనాల వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు భారీగా తరలివచ్చి కాళికామాత అమ్మవారిని దర్శించుకున్నారు. నకిరేకల్ పట్టణం లోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు బోనాల తో వచ్చి అమ్మవారిన నైవేద్యాలు సమర్పించారు . నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. పోరెండ్ల శివ-హర్షిత దంపతులు అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. ఆలయ చైర్మన్ గర్రె మురళీమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మదే వర రవిశంకర్, ఆలయ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీను, కౌన్సిలర్ పోతుల సునీతరవీందర్, ఆలయ ప్రతినిధులు కందాల నారాయణరెడ్డి, లిగిశెట్టి సత్య నారాయణ, దీకొండ ప్రకాష్, సందుపట్ల వేణుమా ధవ్, యేశబోయిన కొమరయ్య, మేకల దేవయ్య, గోగికార పరమేష్, పల్లెర్ల యాదగిరి, యేశబోయిన యాదయ్య, ఊర శ్రీను, వంటిపాక అంబేద్కర్, యల్లపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బచ్చు శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీకాళికామాత ఆలయంలో నకిరేకల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాచ కొండ శ్రీనివాస్‌గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, బీజేపీ రాష్ట్ర నాయకుడు గోలి మధు సూదన్‌రెడ్డి, యానాల శంకర్‌రెడ్డి, పజ్జూర్ వెంకట్ రెడ్డి, నకిరేకంటి మొగలియ్య, మండల వెంకన్న, పోతెపాక లింగస్వామి ప్రత్యేక పూజలు చేశారు.



నకిరేకల్ : అమ్మ వారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

భక్తులకు మజ్జిగ పంపిణీ

శ్రీ కాళికామాత అమ్మవారి బోనాల సందర్భంగా నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూపర్ మార్కెట్ అసోసియేషన్ సహకారంతో ఆలయం వద్ద భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. క్లబ్ అధ్య క్షుడు రేపాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందాల పాపి రెడ్డి, జిల్లా చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి, ఆలయ చైర్మన్ గర్రె మురళీమోహన్, వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్, సోమా అశోక్, క్లబ్ సభ్యు లు సూర్యచంద్రరావు, దేవరశెట్టి శ్రీనివాస్‌లు, కం దాల నారాయణరెడ్డి, పున్న శ్రీనివాస్ పాల్గొన్నారు.

నల్లగొండ పట్టణంలోని మర్రిగూడలో..

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు మర్రిగూడలో కల్యాణ కనకదు ర్గమ్మ ఆలయం ఆధ్వర్యంలో ఆదివారం ఆషాఢ మాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముం దుగా బంగారపు బోనం అమ్మవారికి సమర్పిం చారు. మర్రిగూడ బొడ్రాయి నుంచి సామూహికం గా భజన, మేళతాళాలతో ఊరేగింపుగా బోనాలు తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ జర్రిపోతుల సైదులుగౌడ్ పద్మ, దుర్గా కార్తీక్‌గౌడ్, ఆలయ ప్రతిష్ఠాపనాచార్యులు పర్వతం రామకృష్ణాచార్యులు, అర్చకులు నితిన్ తివారి, కిరణ్ దాస్ శ్రవణ్, సురిగి మారయ్య, శంక ర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న శ్రీకృష్ణ దేవరాయ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

నల్లగొండ టౌన్: పట్టణంలోని శ్రీకృష్ణ దేవరాయ ఉన్నత పాఠశాలలో 1997–98 విద్యా సంవత్సరం లో పదో తరగతి చదివిన విద్యార్థులు నల్లగొండ లోని ఓ హోటల్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయు లను ఘనంగా సన్మానించారు. పాఠశాల కరస్పాం డెంట్ కొలనుపాక గీతా రవికుమార్, ఉపాధ్యా యులు కరుణాకర్, సంజీవరెడ్డి, బాలమల్లయ్య, నరసింహారావు, సరళ, షమీం, శాంత, రమేష్, కమిటీ సభ్యులు శ్రవణ్‌కుమార్, వెంకట్‌కుమార్ , శివశంకర్, మాధవి, విజయ లక్ష్మి, విజయ్, నవీన్ పాల్గొన్నారు.

ఆల్ఫా పబ్లిక్ స్కూల్‌లో..

నల్లగొండ పట్టణంలోని ఆల్ఫా పబ్లిక్ స్కూల్‌లో 2000–2001 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం సిల్వర్ జూబ్లీ ఉత్స వాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గురువు లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కర స్పాండెంట్ నరసింహ, ఉపాధ్యాయులు రవికుమా ర్, ప్రదీప్, శ్రీనివాస్, శంకరయ్య, బ్రహ్మయ్య, బాలరాజు, అనిల్‌కుమార్, కమిటీ సభ్యులు కరుణ, వాస్తవ్, వెంకట్, విజయ్ పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న ఆల్ఫా పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థులు

బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

నల్లగొండ టౌన్: బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చీఫ్ కోఆర్డినే టర్ నేలపట్ల చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగ తిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆరి ్డనేటర్లు నకిరెకంటి కాశయ్యగౌడ్, దొమ్మాటి అం జయ్య, ప్రజాపతి, చామల చంద్రశేఖర్, మామంచి అంజయ్య, కంచనపల్లి షణ్ముకాచారి, సిరసవాడ చంద్రం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'మల్లన్న కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నాం'

నల్లగొండ టౌన్: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాల యంపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని జిల్లా బీసీ సంక్షేమసంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చక్ర హరి రామరాజు, నేలపట్ల సత్యనారాయణ అన్నారు. ఆదివారం నల్లగొండలోని బీసీ సంక్షేమ సంఘ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావే శంలో వారు మాట్లాడారు. నల్లా సోమమల్లయ్య, నకిరేకంటి కాశయ్య గౌడ్, కేశబోయిన శంకర్, వాసు దేవుల వెంకటనర్సయ్య, నాగులపల్లి శ్యాంసుందర్, కాసోజు విశ్వనాథం, చొల్లేటి రమేష్ జిల్లా ఆదినారాయణ, వాడపల్లి సాయిబాబా, పసుపు లేటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్: తీన్మార్ మల్లన్న కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు వైద్యుల సత్య నారాయణ ఒక ప్రకటనలో కోరారు. దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

నల్లగొండ టౌన్: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యద ర్శి జాజుల లింగంగౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ డిమాం డ్ చేశారు. ఆదివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొళ్ల నాగ రాజు, జిల్లా కార్యదర్శి ఎలిజాల వెంకటేశ్వర్లు, శేరి రవీందర్, నారగొని వెంకట్, రాజు పాల్గొన్నారు.

'కోట ' మృతికి సంతాపం

నల్లగొండ టూటౌన్: ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు మృతికి నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో సం తాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూ రాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

రామగిరి(నల్లగొండ): సినీ నటుడు కోట శ్రీనివాస రావు మృతికి కోమలి కళాసమితి అధ్యక్ష కార్యదర్శు లు బక్క పిచ్చయ్య, ఎంఎల్ నర్సింహారావు, గౌరవ అధ్యక్షుడు రఘుపతి సంతాపం వ్యక్తం చేశారు. ఆ యన మృతి సినీ రంగానికి తీరని లోటని అన్నారు.